

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

17 మే,2025 శనివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# ఇద్దరిదీ పాత్ర!

- కంచె గచ్చిబౌలి కుంభకోణంలో సిఎం రేవంతరెడ్డితో పాటు, బిజెపి ఎంపి పాత్ర ఉంది కాబట్టే దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టడం లేదు
- బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్
- 400 ఎకరాల భూమిలో ప్రభుత్వం రాత్రికి రాత్రే బుల్డోజర్లతో చేసిన అరాచకత్వంపై సుప్రీంకోర్టు ప్రభుత్వానికి మొట్టికాయలు
- సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ ప్రజలు స్వాగతిస్తున్నారు
- రాజకీయ కోసం ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో కోర్టులను తప్పు దోవ పట్టించాలని చూస్తే, కోర్టులు చెంపదెబ్బ లాంటి తీర్పులు ఇచ్చాయి

**హైదరాబాద్ - మే 16:(నవభూమి ప్రతినిధి)** కంచెగచ్చి బౌలి కుంభకోణంలో రేవంత్ రెడ్డి తో పాటు బిజెపి ఎంపీ పాత్ర ఉన్నది కాబట్టే దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టడం లేదని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ విమర్శించారు.కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిలో ప్రభుత్వం రాత్రికి రాత్రి బుల్డోజర్లతో చేసిన అరాచకత్వంపైసుప్రీంకోర్టుప్రభుత్వాన్ని మొట్టికాయలు వేస్తూ ఇచ్చిన తీర్పుపై నగరంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసినవిలేకరులసమావేశంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, అనిల్ జాదవ్ లతో కలసి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.తెలంగాణ ప్రభుత్వం హెచ్సీయూలోని కంచె గచ్చిబౌలి లోని 400 ఎకరాల అటవీ భూమిలో చేసినఅరాచకత్వంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చంపపెట్టు.సుప్రీంకోర్టుతీర్పునుతెలంగాణ ప్రజలంతా స్వాగతిస్తున్నారు. రాష్ట్రంలో గుంట నక్క పాత్ర ఎవరు పోషిస్తున్నారు అనేది స్పష్టమైనది. భూముల వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి గుంటనక్కలావ్యవహరిస్తున్నారు. కంచ గచ్చిబౌలిలో అడవులను నాశనం చేస్తూ ఎందుకు వారాంతపు సెలవుల్లో, కోర్టులు పనిచేయని వేళల్లో దొంగచాటునభూములుఅమ్ముకోవాల్సిన అవసరం ఏమిటి. గుంట నక్క ఎవరు అని ప్రత్యక్షంగా, పరోక్షంగా సుప్రీంకోర్టు ప్రశ్నించడం చూస్తున్నాం. కేవలం 10,000 కోట్ల రూపాయలకు కక్కుర్తి పడి పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన రేవంత్ రెడ్డి గుంట నక్కల దొరికిపోయినట్టు స్పష్టమవుతుంది. న్యాయస్థానాలుఎన్నిసార్లుమొట్టికాయలు వేసిన, గడ్డి పెట్టిన రేవంత్ రెడ్డిలో మార్పు రావడంలేదు.రాజకీయ స్వార్థం కోసం ఏ విధంగా ప్రజలను మోసం చేశారో కోర్టులను కూడా మోసం చేయాలని చూస్తే కోర్టులు ఇచ్చే చెంప దెబ్బ లాంటి తీర్పులను చూస్తా ఉంటే సీఎం మానసిక స్థితి, వ్యవహారం ఏ విధంగా ఉందో అర్థమవుతా ఉంది. సీఎం రేవంత్ రెడ్డి గతంలో చాలా సందర్భాల్లో తీవ్ర ఆరోపణలు, గత ప్రభుత్వంపై నిందలు మోపడం చూస్తుంటే తనకు పాలన చేతకాక తన యొక్క అవగాహన రాహిత్యం, అనుభవాలేమి, అసమర్థ అనాలోచితంగా తీసుకున్న నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి శాపంగా మారాయి. అడవులనుపునరుద్ధరిస్తారా లేక జైళ్లకు పోతారా అని ప్రత్యక్షంగా అధికారులను కోర్టు ప్రశ్నించడం చూస్తుంటే ముఖ్యమంత్రి మాటలు పట్టుకుని పోతే కుక్కతోక పట్టుకొని గోదారి ఈదినట్లే. కాబట్టి అధికారులు సీఎం తీసుకునే నిర్ణయాలను పూర్తిగా పరిశీలించి ముందుకు పోతే బాగుంటుంది. లేదంటే అభాసుపాలవడమే కాదు, జైళ్లకు పోయే పరిస్థితి వస్తుంది. కంచె గచ్చిబౌలి విషయంలో సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ ఇచ్చిన నివేదికలో 400 ఎకరాల కంచె గచ్చిబౌలి " అడవికి సంబంధించిన అన్నిఅంశాలుఉన్నాయనివెల్లడించడం జరిగింది. అంతేకాదు ఈ 400 ఎకరాలను వైల్డ్ లైఫ్



ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం డీమ్డ్ ఫారెస్ట్ గా ప్రకటించాలని సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ సిఫారసు చేయడాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలి. తన అనాలోచిత, అవగాహన లేని నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర పరువును ఇప్పటికే మంటల్లో కలిపాడు ఈ సీఎం. రాత్రికి రాత్రి డజన్ల సంఖ్యలో బుల్డోజర్లతో 400 ఎకరాల భూమిలో ప్రభుత్వం చేసిన అరాచకత్వాన్ని ప్రజలందరూ కల్లారా చూసారని, బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా మేము ఈ విషయాన్ని తెలియజేస్తే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వీడియోలు అని సీఎం వ్యాఖ్యానించడం చూశామ్కంచె గచ్చిబౌలి విషయంలో పర్యావరణ విధ్వంసమే కాదు, ఆర్థిక లావాదేవీలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పదివేల కోట్ల సమీకరణపై ప్రభుత్వం తమ బినామీ సంస్థలకు, బ్రోకర్లకు 175 కోట్ల రూపాయలను ప్రైవేటు సంస్థలకు ఇచ్చి రుణాలను తీసుకున్నారు అంటే తప్పు చేసినట్లే.

ఈ వ్యవహారాన్ని సంబంధించిన నివేదికలో సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ "పొటెన్షియల్ ఫైనాన్షియల్ ఇన్ ప్రాపర్టీ గా నివేదికలోపొందుపరిచింది. అంతేకాక ఈ మొత్తం వ్యవహారాన్ని స్వతంత్రసంస్థలతో విచారణజరిపించాలని సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ అభిప్రాయపడింది.మా పార్టీ ఇచ్చిన నివేదికలో ఏదైతే తెలియజేశామో, పర్యావరణ ప్రేమికులు, హెచ్ యు విద్యార్థులు, ప్రొఫెసర్లు ఇచ్చిన నివేదికలో ఈ విషయాలైతే తెలియ పరిచారో ఆ అంశాలనే సెంట్రల్ ఎంపవర్ కమిటీ కూడా ఇచ్చిన నివేదికను స్వాగతిస్తున్నాం.తెలంగాణ ప్రజలపక్షానధన్యవాదాలుతెలియజేస్తున్నాం. ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్రని వీడి తమ అరాచకత్వాన్ని మానుకోవాలి. పెద్ద ఆలోచనతో అడవిని పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. హీరో సల్మాన్ ఖాన్ ఒకజింకనుచంపితేనేసంవత్సరాలపాటు జైల్లో పెట్టారు. మరి కంచె గచ్చిబౌలి అరాచకత్వం విషయంలో ఇన్ని జింకలను చంపిన రేవంత్ రెడ్డిని జైల్లో ఎందుకు పెట్టలేదు. రేవంత్ రెడ్డిపై వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం కేసులు పెట్టాలి. వాల్టా చట్టం, గో వర్మన్ కేసు, వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ప్రకారం చర్యలు తీసుకోవాలి, కేసులు పెట్టాలి."ట్రస్ట్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైసర్" లను తప్పుదోవ పట్టించి జరిపిన ఆర్థిక అవకతవకలపై సీబీఐ, సెబీ, ఆర్బీఐ కి కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ మొత్తం వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు బిజెపి ఎంపీ పాత్ర ఉంది కాబట్టే కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేయడం లేదు. దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేము పారదర్శకంగా ఉన్నామన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్

- డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయం నుండి
- ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై కలెక్టర్లతో
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కామెంట్స్





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 16:** యాసంగి లోనూ రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి 60.14 లక్షల ఎకరాల్లో వరి ధాన్యం సాగు, 129.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా, 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వ లక్ష్యం, ఇప్పటికే 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు, 2023 రబీ సీజన్ లో మే15 నాటికి 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే,ఈ రబీ సీజన్ లో అదే మే 15 నాటికి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు ముందెన్నడూ లేని రీతిలోపెద్ద సంఖ్యలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు యాసంగి ధాన్యం కొనుగోలకు 8,348 కొనుగోలు కేంద్రాలు 2021-22 రబీ సీజన్ తో పోలిస్తే ఈ రబీ సీజన్ లో అధికంగా1,739 కేంద్రాలు ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో పెరగడంతో కొనుగోలు కేంద్రాల పెంపు ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తాం రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది రైతుల అభీష్టానికి అనుగుణంగా ధాన్యం కొనుగోళ్లు కొనుగోళ్ల ప్రక్రియను కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలి రానున్న 10,12 రోజులు కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి క్షేత్ర స్థాయిలో లోపాలు గుర్తించి సత్వరమే పరిష్కరించాలి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి నిజానిజాలు ప్రజలకు బహిర్గతం చేసి రైతులకు భరోసా కల్పించడంలో కలెక్టర్లు చొరవ తీసుకోవాలి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ తదితరులున్నారు.

# ప్రపంచ సుందరాంగుల మనసు దోచుకున్న భూదాన్ పోచంపల్లి





# ఇనుగుర్తి ఎంపీపీఎస్ పాఠశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ , ఘనంగా బడిబాట కార్యక్రమం





**మహబూబాబాబాద్ టౌన్/ ఇనుగుర్తి, మే 16, నవభూమి ప్రతినిధి:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్), ఇనుగుర్తిలో శుక్రవారం పేరెంట్ టీచర్ మీటింగ్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ లక్ష్యంతో, గ్రామంలో వివిధ ప్రాంతాల్లో తిరిగి తల్లిదండ్రులను కలిసి, వారి పిల్లలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ప్రోత్సహించారు. ఈ పిలుపుకు సానుకూలంగా స్పందించిన కొందరు తల్లిదండ్రులు, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న తమ పిల్లలను వెంటనే ఈ పాఠశాలలో చేర్పించారు. ఫలితంగా, ఐదుగురు విద్యార్థులు కొత్తగా చేరారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.వీరన్న మాట్లాడుతూ,మా పాఠశాల నాణ్యమైన విద్యను అందించేందుకు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సమర్థవంతమైన బోధన విధానాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు వంటి విద్యా సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలు ప్రగతిశీల విద్యకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా వారి భవిష్యత్తును బలోపేతం చేయవచ్చని ఈ రోజు ఐదుగురు విద్యార్థులు మా పాఠశాలలో చేరడం ఆనందదాయకమన్నారు, తల్లిదండ్రుల సహకారం, విశ్వాసానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. భవిష్యత్‌లో ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు చేరే అవకాశముందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వీరన్న, ఉపాధ్యాయులు ఎం.వేంకటేశ్వర చారి, సారంగపాణి, రేవతి, వైదూర్యం, డి.యాకన్న పాల్గొని తల్లిదండ్రులతో చర్చించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని పెంచడంలో కీలకమైన ఒక అడుగుగా నిలిచింది

# యజమాని భార్యతో వివాహేతర సంబంధం.. డ్రైవర్ బెదిరింపులు

**హైదరాబాద్, మే 16 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఓ కారు డ్రైవర్ ఇఫ్తికార్ అహ్మద్ దాష్టీకం బయటపడింది. యజమాని భార్యతో కారు డ్రైవర్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. యజమానిని భారీగా నగదు డిమాండ్ చేశాడు. అంతేకాకుండా.. అందుకు సంబంధించిన వీడియోలు సైతం బయట పెడతానంటూ యజమానిని తరచూ బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. అలా చేయకుండా ఉండాలంటే.. తనకు రూ. కోటి నగదు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడు. అలాగే భార్యకు సైతం విడాకులు ఇవ్వాలంటూ యజమానిని బెదిరిస్తున్నాడు. అలా చేయని పక్షంలో ఆ వీడియోలు బయట పెడతానని యజమానిని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. దీంతో సదరు యజమాని శుక్రవారం బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదే విషయంపై కొన్ని రోజులుగా యజమానిని డ్రైవర్ ఇఫ్తికార్ అహ్మద్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారు.

## డా. కొమ్ము వెంకన్న బాబు కుటుంబాన్ని పరామర్శించిన

# మాజీ జడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి

■ ఇలాంటి దుర్ఘటనలు తీవ్ర ఆవేదన కలిగించేవే సమాజంగా మేలుకోవాలి



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఇటీవల డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు చిన్న కుమారుడు డాక్టర్ మహర్షి ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన నేపథ్యంలో, మాజీ జడ్పిటిసి, తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి వారి కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఇలాంటి దుఃఖదాయక ఘటనలు మనసును కలచివేస్తాయి. మనం కలసి సమాజంలో ఆత్మహత్యలపై అవగాహన పెంచాలి. క్షణికావేశంలో తీవ్ర నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా పరిస్థితులను ఎదుర్కొనేలా మనం తోడ్పడాలి" అని సూచించారు. డా. వెంకన్న బాబు కుటుంబ సభ్యులను, కీర్తిశేషులు డాక్టర్ మహర్షి సతీమణి డాక్టర్ రజితను ఓదార్చిన తాంద్ర విశాల , వారికి అవసరమైన మానసిక బలాన్ని అందించేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి బాధను పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాంద్ర శ్రావణ్ రెడ్డి కూడా డా. వెంకన్న బాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజం చైతన్యవంతంగా స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు

# మినరల్ వాటర్ తాగితే ఆరోగ్యం పదిలంగా ఉంటుంది

- ఉచిత వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ
- మనిషికి నీరు జీవనాధారమని ఆరోగ్యంగా జీవించడానికి స్వచ్ఛమైన నీటిని తాగాలి
- మినరల్ వాటర్ వల్ల లవణాలలతో కూడిన నీరు లభిస్తుంది
- ఈ నీటిలో లవణాలు,ఇతర ఖనిజాలు ఉంటాయి
- జీర్ణక్రియ మెరుగుపరుస్తూ మూత్రపిండాలు శుభ్రపరుస్తాయి
- సాధారణ నీటి కంటే ఎక్కువ ప్రయోజనాలు ఉన్నందువలన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్









**వనపర్తి మే16(నవభూమి ప్రతినిధి):** మినరల్ వాటర్ తాగితే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో కమ్యూనిటీ ప్యూరీ వాటర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వాటర్ ప్లాంట్ ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మనిషికి నీరు జీవనాధారమని ఆరోగ్యంగా జీవించడానికి స్వచ్ఛమైన నీటిని తాగాలని ఈ మినరల్ వాటర్ వల్ల లవణాలలతో కూడిన నీరు లభిస్తుందని తెలిపారు. ఇది సాధారణంగా సహజ మినరల్ స్ప్రింగ్స్ నుండి వస్తుంది. ఈ నీటిలో లవణాలు,ఇతర ఖనిజాలు ఉంటాయని అన్నారు. ఇవి ప్రత్యేకమైన రుచిని, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని ఇందులో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు అదనంగా ఉంటాయన్నారు. జీర్ణక్రియ మెరుగుపరుస్తూ మూత్రపిండాలు శుభ్రపరుస్తాయనీ, రక్తపోటును తగ్గిస్తుందనీ ఎముకలను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. వీటిలో సాధారణ నీటి కంటే ఎక్కువ ప్రయోజనాలు ఉన్నందువలన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి, కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ మేనేజర్ రమేష్, సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు, ముజీబ్, గ్రామ పెద్దలు, దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించండి, సిపిఎం

■ మండల కార్యాలయాల ఎదుట ధర్నా

**జూలూరుపాడు, మే 16 (నవభూమి ప్రతినిధి)-** మండలంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్, ఎం పి డి ఓ కార్యాలయాల ఎదుట శుక్ర వారం ధర్నా నిర్వహించారు.మండల వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులతో పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలనుద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల జాబితా లో అనేక మంది అనర్హులు ఉన్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నిజమైన లబ్ధిదారులకు మొదటి దశలో అవకాశం కల్పించాలని మండల అధికారులు తహశీల్దార్, ఎం పి డి ఓ లకు వినతి పత్రాలు సమర్పించారు.

## పరిసరాల శుభ్రతతోనే డెంగ్యూ నివారణ



**వాజేడు మే 16 నవభూమి:-** జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో పేరూరు మరియు వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రాథమిక వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆరోగ్యం ఒక సంపద డబ్బు కంటే విలువైనదని టైగర్ దోమ పుడితే ఎడెంగ్యూ వ్యాధి వస్తుందని ప్రజల ఆవాసాలు -దోమలకు నివాసాలు కావద్దు దోమలు పుట్టకుండా చేద్దాం దోమలు కుట్టకుండా చూసుకుందాం డెంగ్యూ వ్యాధి వైరస్ వలన వస్తుందని వైరస్ అంటే జిగటలాంటి బంక అని ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూడాలని పరిసరాల పరిశుభ్రత తోనే డెంగ్యూ నివారించవచ్చని తెలిపారు.డెంగ్యూ ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందకుండా కుటుంబంలోని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి మధుకర్ హెచ్ఈవో వేణుగోపాలకృష్ణ, హెచ్ఎస్ కోటి రెడ్డి ,హెచ్ఏ తిరుపతి మరియు చిన్న వెంకటేశ్వర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**వాజేడు మే 16 నవభూమి:-** వాజేడు ప్రాథమిక కేంద్రంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రగల్లపల్లి, జగన్నాధపురం, పెద్ద గొల్లగూడెం,పరిధి గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. పల్లె దవాఖాన వైద్యాధికారి జ్ఞానస ప్రతి శుక్రవారం మరియు మంగళవారం రోజున ఆశా కార్యకర్తలకు డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని అన్నారు.నిల్వ ఉన్న నీరును పారబోయాలని మురికి కాలువలో తిమోపాస్ మందు పిచికారి చేయాలని ఆశా కార్యకర్తలకు తెలియజేశారు ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రత చూసుకోవాలని దోమల పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని తెలియజేశారు ప్రగల్లపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి గ్యానస వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి

- పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి
- నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి
- ఏఎస్సై నుండి ఎస్సైలుగా పదోన్నతి పొందిన నలుగురి పోలీసులను అభినందించి, పదోన్నతి చిహ్నాన్ని అలంకరణ
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**వనపర్తి మే16(నవభూమి ప్రతినిధి):** వనపర్తి పోలీసు వ్యవస్థలో నిరంతరంగా సేవలందించి ఈరోజు పదోన్నతి పొందుతున్న రేవల్లి పోలీస్టేషన్ ఏఎస్సై పి.మల్లయ్య, వీపనగండ్ల పోలీస్టేషన్ ఏఎస్సై ఎ,చంద్రారెడ్డి, పెద్దమందడి పోలీస్టేషన్ ఏఎస్సై మహ్మద్ నాయీముద్దీన్, చిన్నంబావి పోలీస్టేషన్ ఏఎస్సై జయన్నలు, ఎస్సైలుగా పదోన్నతి పొందిన పోలీసులు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖలో పదోన్నత్తులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వు ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, పదోన్నతి పొందిన ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## రెండు పడకల ఇండ్ల కేటాయింపును పున: పరిశీలించాలి



**రామకృష్ణాపూర్-నవభూమి-** క్యాతనపల్లి మున్సిపాలిటీలో రెండు పడకల ఇండ్ల కేటాయింపు పునః పరిశీలించి, నిరుపేదలకు అందజేయాలని పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్,సీనియర్ నాయకులు రామిడి కుమార్ మందమర్రి మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.అనంతనం వారు మాట్లాడుతూ అవకతవకలను సరిచేసి అసలైన లబ్ధిదారులకు అందజేయాలని,ఇట్టి జాబితా లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో జిల్లా కలెక్టర్,ఆర్డిఓ,ఎమ్ఆర్ఓ పర్యవేక్షణలో గుర్తించిన అర్హుల పేర్లు కొత్త జాబితాలో లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు.సొంత ఇండ్లు ఉన్న వారికి కేటాయించడం ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం పరుస్తూ మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోని వాళ్లను నాయకుల స్వలాభం కోసం వారి కార్యకర్తలను జాబితాలో చేర్చడం విచారకరమని అన్నారు.ఇట్టి విషయంపై తగు విచారణ జరిపి పున: పరిశీలించి అర్హులైన పేద కుటుంబాలకు ఇండ్లను కేటాయించి తగు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య,రేవెల్లి ఓదెలు,గడ్డం రాజు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామీడి లక్ష్మి కాంత్,చంద్ర కిరణ్, చంద్రమౌళి,వేముల వెంకటేష్ ,సతీష్,రవీందర్, మనీ,శివ పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణపై బీజేపీ నేత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మే 16 నవభూమి- :** మంత్రివర్గ విస్తరణకు సంబంధించి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి (%ూశ్రీశ్రీవ్‌ఱ మీఖ్రవంష్ట్రఖుతీ =వsఎఎ%) సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్న సూత్రధారి, కుట్రదారుడు సీఎం రేవంత్ రెడ్డి (%జవీ =వఙుత్ష్ట్ర =వsఎఎ%) అని అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం దివాలా తీసిందని సీఎం ప్రకటించినా కూడా.. డిప్యూటీ సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వర్గంలో విబేధాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులు మద్దతుగా లేరన్నారు. రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్‌మెంట్‌ను మిగతా మంత్రులు వ్యతిరేకిస్తున్నారని.. మంత్రి మండలి రెండుగా చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్‌కు గ్యాప్ కంటిన్యూ అవుతోందన్నారు. అందుకే మొన్న రాహుల్ గాంధీ (%=ఖ్రబశ్రీ +ఖఅస్త్రఱ%) హైదరాబాద్ వచ్చినా కూడా రేవంత్‌ను పలకరించలేదని తెలిపారు. రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకుండా చేసేలా ఉన్నాయని బహిరంగగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని చెప్పారు. ఫైనాన్సియల్ ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచనతోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణ నియామకం జరిగిందన్నారు. మంత్రులకు సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు. రివ్యూస్ అన్నీ కూడా ముఖ్యమంత్రి నివాసంలో పెట్టడంతో సీనియర్ మంత్రులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని శాఖల్లో రేవంత్ జోక్యం చేసుకోవడం మంత్రులకు నచ్చడం లేదని చెప్పుకొచ్చారు. భూముల వ్యవహారంలో సీఎం, రెవెన్యూ మినిస్టర్‌కు గ్యాప్ పెరిగిందని స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. మంత్రి వర్గంలో అనుకూలం కంటే వ్యతిరేక మంత్రులే ఎక్కువ అని రేవంత్ భావిస్తున్నారని... అందుకే మంత్రి వర్గ విస్తరణను ముఖ్యమంత్రి ఆపుతున్నారని వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణ రేవంత్‌కు ఇష్టం లేదన్నారు. తనకు అనుకూలమైన వారికి మంత్రి పదవులు వచ్చే ఛాన్స్ లేదని.. తన దగ్గరున్న ముఖ్యమైన శాఖలు కొత్త వారికి వెళ్తే .. ఆ శాఖలపై పట్టు పోతుందనే భయం రేవంత్‌కు ఉందని అన్నారు. బీసీలకు పనికి రాని శాఖలు (దేవాదాయ , ఆర్టీసీ) ఇచ్చారని మండిపడ్డారు.

# వివాహాలకు హాజరైన బీజేపీ షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య



షాద్ నగర్ నవభూమి ప్రతినిధి : బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య పలు వివాహ వేడుకల్లో శుక్రవారం పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. అగిర్యాల్ గ్రామం, చేవెళ్ల పద్మావతి కన్వెన్షన్ తదితర ప్రాంతాల్లో జరిగిన వివాహాల్లో పాల్గొన్నారు. ప్రతీ వివాహ వేడుకలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబసభ్యులు గ్రామస్తులతో కలిసి భాగస్వామ్యమై వధూవరులను శుభాకాంక్షలు తెలిపారు. బాబయ్య అభినందనలు కొత్త దంపతులకు నూతన జీవన ప్రస్థానానికి శుభారంభంగా నిలిచాయి. ఈ కార్యక్రమాల్లో పలువురు బీజేపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# ఇంజన్ పెల్లి రేంజ్‌లో నుంచి అక్రమంగా మట్టి తరలింపు




**జన్నారం, నవభూమి:-** మండలంలోని ఇంధన్ పెల్లి రేంజ్ కొత్తపేట గ్రామ శివారులో కవ్వాల్ టైగర్ రిజర్వ్ కంపార్ట్మెంట్ 243 నరసింహుల గుట్ట చెరువులో ఒక జెసిబి మిషన్ పెట్టి దాదాపు పది నుంచి 20 ట్రాక్టర్ల వరకు పెట్టుకుని మరి కొంతమంది మట్టిని తరలిస్తున్నారని ఇది అక్రమం కాదఅని మాజీ ఎంపీటీసీ రియాజుద్దీన్ సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు గ్రామస్తులు అక్కడికి వెళ్లి వీడియోలు తీయగా మాకేం కాదు మేం ఫారెస్ట్ లో పర్మిషన్ తోనే తీస్తున్నామని చెప్పి చెప్పడం జరిగింది అని ఆలయాల కొరకు ఇండ్ల కొరకు అడవిలో నుంచి ఇసుకను మట్టిని తరలిస్తే ఫాస్ట్ అధికారులు కేసులు బనాయిస్తున్నారు ఈరోజు పూర్తిస్థాయిలో జంగల్ లో ఒక మిషన్ పెట్టి దాదాపు20 ట్రాక్టర్లతోటి కొంతమంది మట్టి తరలిస్తున్నారని అన్నారు ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

# పరిసరాల ప్రాంతాన్ని శుభ్రత ఉంచండి, మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్




**వీపనగండ్ల మే 17 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు శుభ్రతను పాటిస్తే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని అన్నారు. ఇంటితోపాటు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. దోమలను నివారిస్తే డెంగ్యూ వ్యాధిని నివారించినట్లేనని ప్రజలకు సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల్, జహంగీర్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లాలో జోరుగా మూడు ముక్కలాట

**జగిత్యాల, నవభూమి ప్రతినిధి :** జిల్లాలో మూడుముక్కలాట జోరుగా సాగుతోంది. మామిడి తోటలు, వ్యవసాయ భూములు, పల్లెల శివారు ప్రాంతాలు పేకాటకు అడ్డాగా మారుతున్నాయి. కొందరు వేడుకల పేరు తో మద్యం, హుక్కా, గంజాయి మత్తులో తూలుతున్నారు. అదే సమయంలో మూడు ముక్కలాటను సైతం కొనసాగిస్తున్నారు. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ వంటి పట్టణాలు, మండల కేంద్రాలకు చేరువలో ఉన్న శివారు ప్రాంతాల్లో పదుల సంఖ్యలో ఇటువంటి పేకాట అడ్డాలున్నాయి. నిత్యం ఎక్కడో ఒక చోట పేకాట కొనసాగిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో మద్యం, డ్రగ్స్ సైతం వినియోగి స్తున్నారు. దేవస్థానాల శివారు ప్రాంతాలు, పట్టణాలకు చేరువలో ఉన్న ప్రాంతాల్లో ఈ వ్యవహారం ఎక్కువగా నడుస్తోంది.

ఒక్కొక్కరుగా చేరుకుంటూ గుంపుగా..

జనవాసాలకు దూరంగా ఉండే మామిడి తోటలు, పంట పొలాలు, చెరువు గట్టులు, గోదావరి తీర ప్రాంతాలను వేదికగా చేసుకొని జూదాన్ని కొనసాగిస్తున్నారు. పేకాట కోసం ప్రత్యేక టెంటు, కుర్చీలు, టేబుళ్లు సైతం కొన్ని చోట్ల ఏర్పాటు చేస్తున్నారు. తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. పేకాట రాయుళ్ల అవసరాలకు తగ్గట్టుగా ఆహార పదార్థాలను సైతం అందిస్తున్నారు. ఇందు కొరకు ప్రత్యేక వ్యక్తులను నియమించుకుంటు న్నారు. దూరం నుంచి ఎవరైనా గమనిస్తే వన భోజనం చేసుకుంటు న్నట్లు కనిపిస్తోంది. పేకాట రాయుళ్లకు భోజనం, మందును కూడా అందిస్తున్నారు. నిర్వాహకులు స్థావరం ఏర్పాటు చేసిన ప్రాంత సమా చారాన్ని పేకాట రాయుళ్లకు రహస్యంగా అందిస్తున్నారు. ఒక్కొక్కరుగా స్థావరానికి చేరుకుంటారు. ఇలా ఎవరూ గుర్తించకుండా అడ్డాలు మారుస్తూ పేకాట నిర్వహిస్తున్నారు. పేకాట స్థావరాల వద్దకు ఇతరులు ఎవరైనా వస్తే మందస్తుగా సమాచారం ఇవ్వడానికి సెంట్రీలను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ వ్యవహారం స్థానిక నేతలకు తెలిసినప్పటికీ పోలీ సులకు సమాచారం ఇవ్వడం లేదు. వాటిని అడ్డుకోవడానికి ప్రయ త్నించడం లేదు. సరదాతో మొదలై వ్యసనంగా... కొందరు సరాదా కొరకు మొదలెట్టిన పేకాట వ్యసనంగా మారుతోంది. జిల్లాలో పేక మూడు ముక్కలు, ఆరు మాముళ్లుగా సాగుతోంది. ఎన్నో కుటుంబాలను నాశనం చేస్తున్న పేకాట నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు ప్రయత్నం చేస్తుంటే మరో వైపు సులువుగా డబ్బులు సంపాదించాలన్న అత్యాశతో కొందరు దళారులు పేకాట స్థాపవరాలు ఏర్పాటు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కింది స్థాయి అధికారులు మాముళ్ల మత్తులో పరోక్షంగా ఆటను ప్రోత్సహిస్తున్నారు. దీంతో జిల్లాలో పేకాట జోరుగా సాగుతోంది. రాజకీయ పలుకుబడి గల కందరు చోటా మోటా నాయకులు, వ్యాపారులు ఈ దందాను నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. అధికారులు అప్పుడప్పుడు దాడులు చేసి పేకాట రాయుళ్లను పట్టుకుంటు న్నా స్వాధీనం చేసుకున్న డబ్బుల్లో కొంత స్వాహా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పట్టుబడ్డ వారిలో కొందరిని అరెస్టు చూపుతూ మిగితా వారిని వదిలివేస్తున్నారన్న విమర్శలు ఉంటున్నాయి.

**రమ్మీ, మూడు ముక్కలాటలు**

జిల్లాలోని పలు ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న పేకాట శిభిరాల్లో ఎక్కువగా రమ్మీ, మూడు ముక్కలాటలు నిర్వహి స్తున్నారు. తొమ్మిది మందితో కెనెస్టా ఆటను ఆడిస్తున్నారు. డబ్బులు పెట్టి స్థాయిని బట్టి గ్రూపులుగా విభజించి ఆట ఆడిస్తున్నారు. రూ. 1,000 మొదలుకొని రూ. 20,000 వరకు ఆటలు నిర్వహిస్తున్నారు. రమ్మీ ఆటను అయితే ఏడుగురితో, కెనెస్టా ఆటను తొమ్మిది మందితో నిర్వహిస్తున్నారు. ఈ లెక్కన రూ. 5 వేల ఆట నిర్వహిస్తే రూ. 35 అవుతుంటాయి. నిర్వాహకుడు ఆటకు రూ. 1,000 నుంచి రూ. 2,000 వరకు కమీషన్ తీసుకుంటున్నారు. ఖర్చులు పోను రోజు రూ. 15 వేల నుంచి రూ. 25 వేల వరకు సంపాదిస్తున్నారు. తాము తీసుకుంటున్న కమీషన్ నుంచి సంబంధిత అధికారులకు వారం, పక్షం, నెలవారీగా మాముళ్లు అందిస్తుం టారని సమాచారం. వ్యసనంగా మారిన పేకాటలో తాము పోగొట్టుకున్న డబ్బును తిరిగి సంపాదిస్తామన్న అత్యాశతో అప్పులు చేసి ఆడుతున్నారు. అప్పులు చేయడమే కాకుండా భార్య మెడల్లోని పుస్తెల తాడు అమ్మి పేకాటలో డబ్బులు కోల్పోయిన జూదరులు కూడా ఉన్నారు. కొందరు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు రోజూ జూదం ఆడేందుకు ఆసక్తి చూపుతున్నారు. పేకాట రాయుళ్లు, పొగ రాయుళ్లు, మందు బాబుల ఆగడాలతో ఘర్షణలు జరుగుతున్నాయి.

**అద్దె గదుల్లో ఆట**

జిల్లాలోని పలు ప్రధాన పట్టణాల్లో అద్దె గదుల్లో పేకాట ఆడుతు న్నారు. పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టి ఆడుతుంటారు. మరి కొందరు స్నేహితుల ఇళ్లలో పేకాట ఆడుతున్నారు. పొరుగు జిల్లాలైన నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, సిరిసిల్ల తదితర ప్రాంతాల నుంచి వచ్చి పేకాట ఆడుతున్నారు. పట్టుబడి అరెస్టు అయినప్పటికీ వ్యసనం వదల కుండా మళ్లీ పేకాట ఆడుతున్నారు.

కీలకంగా సీసీఎస్ పోలీసులు పేకాట నియంత్రించడంలో సీసీఎస్ పోలీసులు కీలకంగా వ్యవహ రిస్తున్నారు. మూడు, నాలుగు నెలలుగా పట్టుపడుతున్న పేకాట రాయుళ్ల ఘటనలను పరిశీలిస్తే సీసీఎస్ పోలీసులు పట్టుకున్నవే ఎక్కువగా ఉంటున్నాయి. స్థానిక పోలీసులకు వివిధ బాధ్యతలు ఉండడం ఒక్క కారణమైతే, పేకాట రాయుళ్లు, నిర్వహణదారులతో సత్సంబంధాలు కలిగి ఉండి చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండడం వల్ల సీసీఎస్ పోలీసులు దృష్టి సారించాల్సి వస్తోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. సీసీఎస్ పోలీసులకు వచ్చే సమాచారం స్థానిక పోలీసులకు ఎందుకు రావడం లేదు. ఒక వేళా వచ్చినా పట్టించుకోవడం లేదా...అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోలీసులు మరింత ఎక్కువ దృష్టి సారిస్తే పేకాటను నియంత్రించవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**నిరంతరం దాడులు నిర్వహిస్తున్నాం**
**అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ, జగిత్యాల**

పేకాట ఆడుతూ జీవితాలను నాశనం చేసుకోవద్దు. జూదం ఆడి డబ్బులు సంపాదించవచ్చనే అత్యాశ ఉండకూడదు. దీనివల్ల ఎక్కువ శాతం నష్టమే జరుగుతుంది. పేకాట ఆడుతూ పట్టుబడ్డ, నిర్వహణ స్థావరాలు ఏర్పాటు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. జిల్లాలో పోలీసులు నిరంతరం దాడులు నిర్వహిస్తున్నారు.

జిల్లాలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు..

- ఈ నెల 7వ తేదీన జిల్లాలోని ధర్మపురి మండలం దొంతాపూర్ శివారులో పేకాట శిబిరంపై సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. ఆరుగురిపై కేసు నమోదు చేయడంతో పాటు రూ. 26,060 వేలు, 6 మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు.
- గత నెల 28వ తేదీన రాయికల్ మండలం మైతాపూర్, జగిత్యాల పట్టణంలోని భవానినగర్‌లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు సీసీఎస్ పోలీసులు సోదాలు చేశారు. రెండు ఘటనల్లో 8 మందిపై కేసు నమోదు చేయడంతో పాటు రూ. 17,875 నగదు, 8 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు.
- గత నెల 19వ తేదీన కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ శివా రులో సీసీఎస్ పోలీసులు సోదాలు నిర్వహించి పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ. 17,060 నగదు, 5 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు.
- గత నెల 19వ తేదీన మేడిపల్లి మండలం కల్వకోట శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద రూ. 11,100 నగదు, ఏడు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు.

# పశువుల రవాణాలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**ఖమ్మం, క్రైం, నవభూమి, మే16:** పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. శుక్రవారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా, రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్‌ల వారిగా సమన్వయంతో పనిచేస్తారన్నారు. పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ఈ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్)



ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు

# ప్రపంచ సుందరాంగుల మనసు దోచుకున్న భూదాన్ పోచంపల్లి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 16:** ఏ పోచంపల్లి ఇక్కత్ చీరలు, ఇక్కత్ వస్త్రాలతో మరో ప్రపంచంలో విహరించిన సుందరాంగులు.ఏ ఆకట్టుకున్న ఇక్కత్ చీరల ప్రక్రియ, డిజైన్ లు ఏ అపూర్వ స్వాగతాని కి అబ్బురపడిన అందగత్తెలు.ఏ రుంజా సంగీతానికి, ఫాషన్ షో సంగీతానికి మైమరచి లయబద్ధంగా నర్తించిన సుందరీమణు లు. ప్రపంచ సిల్క్ సిటీగా, సాంస్కృతిక వారసత్వం, ఇక్కత్ చీరల నేతకు ప్రసిద్ధి గాంచిన భూదాన్ పోచంపల్లి అంతర్జాతీయ సుందరీమణుల మన్ననలు పొందింది. ఆఫ్రికా ఖండం నుంచి వచ్చిన 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు భూదాన్ పోచారం పల్లి గ్రామాన్ని సందర్శించి, పోచంపల్లి చీర ల తయారీ,డిజైన్,అద్దకం ఇక్కత్ వస్త్రాలను చూసి అబ్బురపడ్డారు.అంతేకాక రుంజా వాయిద్యం, సంస్కృతి, సాంప్రదాయ నాదస్వర ,కోలాటాల స్వాగతంతో మైమరచిపోయారు . సిందూరం, సంగీతం, చేతినేతల మధ్య కళాత్మకమైన ఈ సందర్శనం అతిథుల హృదయాలను రంజింపజేసింది. గ్రామ చేనేత పార్క్ ప్రవేశద్వారం వద్దే స్థానికులు సంప్రదాయ వస్త్రాలతో కంటెస్టెంట్లకు స్వాగతం పలికారు. సిందూరం నుదుట దిద్ది, పువ్వుల మాలలు అందిస్తూ "పోచంపల్లికి హృదయపూర్వక స్వాగతం" అంటూ అందగత్తెలకు హృదయాలను హత్తుకునేలా ఆత్మీయ స్వాగతం పలికారు. పోచంపల్లి చేనేత టూరిజం పార్క్ ప్రవేశ దారం వద్ద ఫోటోలకు ఫోజులిస్తూ" తెలంగాణ జరూర్ అనా" అంటూ నినదించారు. ఇక్కత్ చీరల తయారీని చూసి వీరు అబ్బురపడ్డారు.ప్రత్యేకమైన ఇక్కత్ చీరల తయారీ విధానాన్ని స్థానిక పార్కులోపరిశీలించిన అతిథులు, నూలు వడకడం నుంచి రంగులు చొప్పించే క్లిష్టమైన ప్రక్రియలను చూసి ఆశ్చర్యచకితులయ్యారు. "ఒక్క చీరకు వారాలు తీసుకునే శ్రమ, డిజైన్ల సృజనాత్మకత కంటెస్టెంట్ లను మనస్సును హత్తుకుంది. చీరలపై భిన్న డిజైన్లను గమనించిన అతిథులు, కొందరు స్వయంగా రాట్నంతో నూలు వడికే ప్రయత్నం చేశారు.అంతేకాక చీరలను పట్టుకొని చూసి పరవసించారు. చేనేత టూరిజం పార్కు లో స్థానిక కళాకారులు ప్రదర్శించిన రుంజా కిన్నెర,వాయిద్యాల మధుర సంగీతం అందగత్తెలను మంత్రముగ్ధుల్ని చేసింది. కొందరు కంటెస్టెంట్ లు స్వయంగా రుంజా వాయించగా, మరికొందరు సంగీథానికి లయబద్దంగా నాట్యం చేశారు. చేనేత పార్కులో ఏర్పాటు చేసిన మెహింది స్టాల్ వద్ద చేతులకు మెహందీ వేయించుకొన్నారు. సందర్శన కంటెస్టెంట్ లు స్థానిక కళాకారుల నుంచి మెహందీ టాటూలు వేయించుకున్నారు. అరి చేతులపై నెమలి సోయగం, నాజూకైన నక్షత్రాలు, పువ్వుల డిజైన్లతో మురిసిపోయిన బ్యూటీలు ఫోటో సెషన్లకు పోజ్ ఇచ్చారు. రాట్నం తో నూలు వడికే విధానం ను సుందరీమణులు పరిశీలించారు. కొంత మంది స్వయంగా రాట్నం ఒడికి మురిసిపోయారు. పోచంపల్లి చేనేతగ్రామీణ పార్కు ఆవరణలో ఏర్పాటుచేసిన పోచంపల్లి, వెంకటగిరి ,గొల్లభామ, నారాయణపేట, వస్త్రాల ప్రదర్శన ను సందర్శించారు.

చివరగా యాంపి థియేటర్లో భూదాన్ పోచంపల్లి ప్రస్థానం, హ్యాండ్లూమ్‌పై ప్రత్యేక వీడియోను మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లకు ప్రదర్శించారు. జిల్లా యంత్రాంగం ప్రతి క్షణాన్ని అందగత్తెలు ఆస్వాదించేలా చక్కని ఏర్పాట్లు చేసింది.మిస్ వరల్డ్ కంటెస్టెంట్ ల రూరల్ టూర్ నిర్వహించడంలో ప్రభుత్వ ఉద్దేశాన్ని అర్థం చేసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా యంత్రాగం స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం, సమన్వయంతోజిల్లా కలెక్టర్ ఎం హనుమంత రావు నేతృత్వంలోపోచంపల్లి గ్రామ చేనేత పార్కులోఅందాల భామల కోసం చక్కని ఏర్పాట్లు చేశారు.చేనేత పార్క్ కు ప్రపంచానికి పరిచయం చేసేలా వరల్డ్ టూరిజం లో ప్రత్యేక గుర్తింపు దక్కేలా చక్కగా ప్రమోట్ చేశారు.3 గంటలకు పైగా సాగిన కార్యక్రమంలోస్థానిక కళాకారులు వాయిద్యాలు, మెహందీ, చేనేత వస్త్రాల ప్రాధాన్యం, తయారీ, ఇక్కత్ చీరల ప్రత్యేక గుర్తింపును తెలియజేస్తూ స్థానిక సంస్కృతితో కంటెస్టెంట్ లను పూర్తిగా మమేకం అయ్యేలా చేశారు. ప్రతి క్షణాన్ని అందగత్తెలు ఆస్వాదించేలా కార్యక్రమాలను ప్లాన్ చేసారు.చివరలో అందగత్తెలకే అసూయపుట్టేలా నిర్వహించిన ఫ్యాషన్ షో పోచంపల్లి సందర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్రపంచ అందగత్తెలే అచ్చెరువు పొందేలా అసూయ పుట్టేలా భారతీయ నారిమణుల ఇక్కత్ చీరల ఫ్యాషన్ షో అద్భుతం గా సాగింది.సంప్రదాయం ఉట్టిపడేలా ధరించిన చేనేత, ఇక్కత్ వస్త్రాలతో ఆత్మవిశ్వాసం నింపుకున్న యువతులు యాంపి థియేటర్ వేదికగా జోష్ నింపారు.

షో జరుగుతున్నంత సేపు ప్రపంచ అందగత్తెలు కళ్ళార్పకుండా చూస్తూ చప్పట్లు, కేరింతలతో ప్రోత్సహించారు. షో చివరలో ఫ్యాషన్ షో లో పాల్గొన్న యువతులను మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు కలసి అభినందించారు. స్థానికులు ఈ షో ను ఆసక్తిగా తిలకించారు. ఈ ఫ్యాషన్ షో స్థానికులకే కాదు.. అందగత్తెలకు సరికొత్త అనుభూతి మిగిల్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ పోచంపల్లి ఇక్కత్ చీరల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఇక్కత్ అనేది ఒక బ్రాండ్ నూలు ఉడకబెట్టడం,వడకడం,రంగుల అద్దకం వంటి టెక్నాలజీ ఎక్కడ లేనివిధంగా పోచంపల్లి లోనే ఉంటుందని తెలిపారు .పోచంపల్లి చేనేత చీరలు పూర్తిగా చేతితో మగ్గంపై ఎన్నో సంవత్సరాల నుండి చేస్తున్న సంప్రదాయ కల అని, ఎంతో మంది మహిళలు ఇక్కత్ చీరల ద్వారా జీవనం పొందుతున్నారని తెలిపారు.పోచంపల్లి చీరల డిజైన్ కూడా ఒక ప్రత్యేకత సంతరించుకుందని, భూదానోద్యమంతో భూదాన్ పోచంపల్లి ప్రసిద్ధి పొందగా, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ఎంతో గుర్తింపు పొందాయని ,2021లో ఉత్తమ పర్యాటక గ్రామంగా ప్రపంచ ఖ్యాతి పొందినదాని తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కార్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని శతాబ్దాల నుండి పోచపల్లిలో చీరలు నేస్తున్నారని, ఎంతోమంది ఉపాధి పొందుతున్నారని ,పోచంపల్లి చీరల ప్రక్రియ విశేషమైన అద్భుతమైన ప్రక్రియ అని,పోచంపల్లికి యునెస్కో గుర్తింపు రావడం ఆశా మాషీ కాదని అన్నారు. జిల్లా యంత్రాంగం ప్రపంచ సుందరీమణులను ఇక్కత్ వస్త్రాలతో,బ్యాగులతో సన్మానించారు స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కొర్రా లక్ష్మి, రాచకొండ సిపి సుధీర్ బాబు, డిసిపి అక్షన్స్ యాదవ్, పోచంపల్లి టూరిజం పార్క్ ఎండి ఉపేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.
















































